వాయిస్ టుడే Special

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

గురువారం, 12 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD





# మార్పు కోసం.. 'సింగరేణి బిడ్డ'



వాయిస్ టుడే, హైదరాబాద్

## డాక్టర్ బండారి రాజ్ కుమార్

భారతదేశంలో ఆరోగ్య రంగంలో ప్రావీణ్యాన్ని పొందిన డాక్టర్లు, ప్రజల నిస్వార్థ సేవలతో గుర్తింపుతెచ్చుకుంటారు. ఈ రోజుల్లో కొంతమంది డాక్టర్లు రాజకీయాల్లో ప్రవేశించడానికి సన్నద్ధమవుతున్నారు. అందులో ఒకరే పోరాటాల సింగరేణి బిడ్డ డా. రాజ్ కుమార్... వైద్యరంగంలో అద్భుతమైన కీర్తి సంపాదించిన డాక్టర్ బండారి రాజ్ కుమార్ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. త్వరలో జరగబోయే కరీంనగర్ MLC పట్టభద్రుల ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు.. డాక్టర్ బండారి రాజ్ కుమార్ ప్రాథమికంగా ప్రజల సమస్యలను తీర్చడం కోసం రాజకీయ ప్రవేశం చేసేందుకు నిర్ణయించుకున్నారు. రాబోయే ఎన్నికల సమయంలో ఆయన ప్రజల సంబంధించి నూతన విధానాలను ప్రవేశపెట్టేందుకు, పేదవర్గాలను సహాయం చేయడానికి అనేక సంకల్పాలను ప్రకటించారు.. ప్రస్తుత రాజకీయ నిపుణులకి ప్రత్యామ్నాయం కావాలని, ప్రతి పౌరుడు న్యాయంగా, సమానంగా సేవలు అందుకోవాలని ఆయన ఆశిస్తున్నారు.. రాజకీయాల్లో కొత్తదనం తీసుకురావడంలో, ప్రజల మేలు కోసం కొత్త మార్గాలను వేయడంలో కీలక పాత్ర పోషిస్తాను అని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తాలో ఆర్కే హాస్పిటల్ నడుపుతున్న పేదోళ్ళ వైద్యుడుగా పేరున్న డాక్టర్ బండారి రాజ్ కుమార్..

కరీంనగర్ లో ఉన్న పట్టభద్రులు ఆయనను రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించడం వాళ్ళ మాటను వొమ్ము చేయకుండా రాజకీయాలలోకి అడుగు పెట్టడం నాటకీయ పరిణామాలుగా జరిగిపోయాయి.. ఇదే కరీంనగర్ జిల్లాలో ఎందరో డాక్టర్లు రాజకీయాల్లోకి వచ్చి సక్సెస్ అయినా విషయం మనకి తెలిసిందే.. అలాంటి వాళ్ళనే ఆదర్శంగా తీసుకుని MLCలో తలపడటానికి సిద్ధం అవుతున్నారు డా. బండారి రాజ్ కుమార్. విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన రాజ్ కుమార్ అదే కొనసాగింపుగా తెలంగాణా ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించారు. అలానే మహమ్మారి కోవిడ్ సమయంలో గాంధీ ఆసుపత్రి వైద్యులతో కలిసి ఎన్నో సేవలు చేశారు.. డాక్టర్ల సౌకర్యాల కోసం ఎన్నో ధర్నాలు.. పోరాటాల్లో పాలుపంచుకున్నారు. కోవిడ్ టు హెూం ICU అనే ఆలోచనతో తెలంగాణా మరియు ఆంధ్రలో సుమారు 5000 మందికి సేవలు అందించారు. రైతు బిడ్డ, బీసీ వర్గాల కష్ట సుఖాల అనుభవించిన కుటుంబం నుంచి వచ్చిన డా. రాజ్ కుమార్ ముందు తరాలకు ఆదర్శంగా తీసుకోవాలి అని పట్టభద్రుల ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. చట్ట సభల్లో వెళ్లి పేదల ప్రజల గొంతుక అవ్వాలి అని ఆశిస్తున్నారు. వైద్య సేవలో ఎంతో కృషి చేయడం వల్ల కరీంనగర్ ప్రజలు రాజకీయాల్లోనూ ఆదరిస్తారు అని నమ్మకంగా ఉన్నానని చెబుతున్నారు. ప్రజా సేవ లక్ష్యంగా పనిచేసిన రాజ్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయంతో పట్టభద్రులు సంతోషం వ్యక్తం చేసారు.









### ఘనతలు...

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో అనస్థీషియన్గా పని చేస్తున్న డాక్టర్ బండారి రాజ్ కుమార్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించాడు. అయితే, రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది వైద్యులు హేమాహేమీలు పోటీ చేసినా జిల్లా నుంచి రాజ్ కుమార్ ఒక్కరే మెడికల్ కౌన్సిల్లో ఎన్నిక కావడం. అలానే టి.ఎస్.ఎం.సి ఈసీ సభ్యుడిగా, హెచ్.ఆర్.డి.ఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా, థానా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. తెలంగాణలో పుట్టి పెరిగిన డాక్టర్ రాజ్‌కుమార్ వైద్య వృత్తిని అభ్యసించి, అర్హత కలిగిన వైద్యుడిగా మారారు. అతని వైద్య నేపథ్యం ప్రజా సేవ పట్ల, ముఖ్యంగా రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడంలో అతని విధానాన్ని బాగా ప్రభావితం చేసింది. వైద్యం, విద్య, మౌలిక సదుపాయాలతో సహా తన కరీంనగర్ సంబంధించిన సమస్యలను పరిష్కరించడంపై ఆయన దృష్టి సారించారు. కరీంనగర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నివాసితుల జీవన నాణ్యతను పెంపొందించడమే అతని ప్రయత్నాలు.. వైద్యుడిగా మరియు రాజకీయ నాయకుడిగా అతని ద్వంద్వ నైపుణ్యం తెలంగాణలో మెరుగైన పాలన మరియు అభివృద్ధి కోసం వాదించడంలో ఆయనను కీలక వ్యక్తిగా మారవచ్చని కరీంనగర్ పట్టభద్రులు అనడం గమనార్హం.



### ప్రొఫైల్

**పేరు**
బండారి రాజ్ కుమార్

**వృత్తి** డాక్టర్

**విద్యాభ్యాసం**
విద్య సింగరేణి ఉన్నత పాఠశాల, రామకృష్ణపురం, అదిలాబాద్ జిల్లా

**ఉన్నత చదువు**
ఎంబిబిఎస్: MNR మెడికల్ కాలేజ్ , హౌస్ సర్జన్ గాంధీ ఆసుపత్రి, పీజీ AFMC పూణే.

**లక్ష్యం**
కరీంనగర్ MLC